# ప్రతిఫలం ★

రచన:
చింతకుంట గోవిందరెడ్డి

"ఈ సువిశాల ప్రపంచంలో నాకున్న ఆధారము అదొక్కటే డాక్టర్! అది కూడ మాయమైతే నా బ్రదుకు దుర్భర మౌతుంది" దీనత్వము మూర్తీభవించిన ఆమె రూపము, ఆ విశాల కన్నులలో దోబూచులాడే ఆ ఆవేదన, ఆ మాటలలోని బాధ, కటికరాయినైనా కరిగించగలవేమో గాని ఆ డాక్టర్ పాషాణహృదయాన్ని ఏ మాత్రము కదిలించలేకపోయాయి.

"లాభంలేదు. డబ్బు ఇస్తేకాని నేను బయట కాలుపెట్టను" ఆమె దీనమైన విలాపాలకు డాక్టర్ కఠినముగా జవాబిచ్చాడు.

"క్షమించండి డాక్టర్! డబ్బులేదని ముందే విన్నవించుకున్నాను"

"డబ్బులేందే చికిత్సకురానని ముందుగనే చెప్పాను"

నిశ్చలమైన డాక్టర్ జవాబు ఆమెకు ఆశాభంగము కలిగించింది. అడుగంటుచున్న ఆశలతో, మరణావస్థలో యాతన పడుతున్న ఆమె భర్తరూపము ఆమెకళ్లల్లో మెదిలింది.

"నేను చస్తాననే భయంకంటె నేపోయిన తరువాత నీ వేమౌతావో అనేబాధ నన్నెంతగానో క్రుంగదీస్తుంది సీతా!" అన్న భర్త మాటలు సీతచెవుల్లో జోరీగల్లా గీపెట్టాయి.

"డాక్టర్! డబ్బువిషయము తర్వాత చూస్తాను. ముందు మీరు రోగినిచూడండి. ఆ తర్వాత మీ యింట్లో చాకిరీచేసైనా మీ ఋణము తీరుస్తాను. మాలాంటి పేదలకు సహాయముచేస్తే దైవము మీకు సహాయము చేస్తాడు" అంది సీత చేతులుజోడించి.

డాక్టర్ హేళనగా నవ్వాడు!

ఆ నవ్వు సీత గుండెల్లో బల్లేల్లా గ్రుచ్చుకొని బాధించాయి. నవ్వులోని హేళన ఆమెను మరీ క్రుంగదీసింది.

ఉడిగిపోతున్న ఆశలను కూడగట్టుకొని "మీరు ముందువచ్చి రోగిని చూడండి డాక్టర్! తరువాత ఆ డబ్బుకు మీ యింట్లో దాసీగా పనిచేస్తాను. కనికరించండిడాక్టర్! నాకు పతిభిక్ష పెట్టాలంటే జీవితములో ఏనాడు నీ ఉదారాన్ని మరచిపోలేను" అంది సీత. దుఃఖభారముతో ఆమె కళ్ళనుండి నీళ్ళు జలపాతంలా రాలాయి.

"నాకు చదువుకుపెట్టిన డబ్బు దయాధర్మాలతో వచ్చిందికాదు. మా తల్లిదండ్రులు చెమటోడ్చి సంపాదించింది. దయాధర్మాలనుచూస్తూ కూర్చుంటే మాపని జరిగినట్టే. నాకాలాన్నే వృథాచేస్తున్నావు. వెళ్ళి డబ్బుతీసుకురా! అనవసరప్రసంగాలతో నాకాలాన్ని వృథాచేసుకొనేంత ఓపిక నాకులేదు వెళ్ళు" అంటూ డాక్టరు తలుపు వేయబోయాడు.

"అంతేనా డాక్టర్!" అంది సీత నిరాశగా.

"అవును. అంతే...నీవు కావాలని ప్రయత్నిస్తే ఎవరైనా డబ్బిస్తారు." అంటూ సీత వైపు అదోవిధంగాచూచి తలుపుమూశాడు.

సీత ఆశలన్ని కుప్పలా కూలిపోయాయి. డాక్టరన్న తుదిమాటలు ఆమె అర్థముచేసికొనేంత వివేచనా జ్ఞానముగాని ఆ మాటలనర్థముచేసుకొనేటంత అనుభవము గాని ఆమెకులేదు. లోకమంతా నిర్దయతో, స్వార్థముతో ఆమెముందు విలయతాండవము చేయసాగింది. ఏమిచేయడానికి ఆమెకు తోచలేదు. అడగవలసినచోటల్లా అడిగింది. తనభర్త పనిచేసే కంపెనీ యజమానీ అప్పటికే కావలసినంత డబ్బు యిచ్చాననని ఇక తానివ్వనని ఖచ్చితముగా చెప్పాడు. ఎటూ గత్యంతరములేని పరిస్థితుల్లో ఆ వూరిలో ఉన్న ఆ ఒక్కడాక్టర్ మీదే ఆశపెట్టుకొనివచ్చింది. కాని ఇక్కడ కూడ అదే నిర్దయను, అదే స్వార్థాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. "ప్రభూ! ఈ పేదలగతి యింతేనా? ఈ మానవులకు కాకపోయినా నీకైనా దయలేదా? ఇలాంటి నికృష్టజీవుల నెందుకు సృష్టించావు? నీ సృష్టిని నీ కాలిక్రిందరాచి అది నలిగి నశిస్తుంటే చూస్తూ ఆనందించడమేనా నీ ఆశయము? అయితే ఈ వేదాలకి అర్థము లేదా?" అంటూ ఆమెహృదయం ప్రాణంపోతున్న పక్షిలాగా విలవిలా తన్నుకుంది.

కాళ్ళీడ్చుకుంటూ బయటపడింది సీత. అప్పటికి సాయంకాలము ఏడుకావస్తోంది, సన్నగా వాన ప్రారంభమైంది. సీత తలెత్తి ఆకాశంలోకి చూచింది. తన జీవితములో కూడగట్టుకోబోతున్న కష్టపరంపరలాగే ఆకాశములో మేఘాలన్నీ గుమికూడ్తున్నాయ్. సీత కళ్ళముందు చింపిరిగుడిసె అందులో ఒకమూల యమకింకరులతో పోట్లాడున్న తనభర్త కనిపించాడు. ఆ గుడిసె కేవలము ఎండకేగాని వానలకు ఏమాత్రము ఆగేదికాదు. సీత నడకవేగము హెచ్చించింది. ఆమె గుడిసెను చేరుకోకముందే వర్షము హెచ్చింది. గాలి తాకిడి ఎక్కువైంది. ఉన్నట్టుండి ఆ గాలి తాకిడికి అక్కడక్కడ నామమాత్రముగా వెలుగుచున్న పంచాయితీ దీపాలు ఆరిపోయాయి. ఆ పరిసరాల కటికచీకటిలాగే సీత హృదయములో దుఃఖ మావరించింది. దారి కనుపించడములేదు. ఆకాశమంతా కారుమేఘాల ఘర్జనలతో దద్దరిల్లసాగింది, సీత ముందుకు నడవలేకపోయింది. ఇంతలో ఓ మెఱపు మెరిసింది. సీతకు ఆ వెలుగులో దారికి పదిగజాలదూరములో ఉన్న ఒకమేడ కన్పించింది. సీత ఆ యింటి వరండాలోకెళ్లి నిలబడింది. బట్టలన్ని తడిసి శరీరానికి హత్తుకపోయాయ్. సీత మనస్సులో ఆలోచనలన్ని అవసానదశలో నిస్సహాయస్థితిలో ప్రాణాలకోసము పోరాడుతున్న భర్తచుట్టు తిరుగుతున్నాయి. అతనిస్థితి తల్చుకున్నపుడల్లా ఆమె హృదయాన్ని ఎవరో కర్కశముగా కాలితోరాచినట్లుంది. జరిగిపోయినకాలము ఆమె మనోరథములో ఒక్కసారి మెదిలింది. తాను కోరిన భర్త! తననుకోరిన భర్త!! మధుర దరహాసాలలో జరిగిపోయిన సంసారము అతని సందపాన చాలతక్కువే ఐనా ఉన్న దానిలోనే తన కేనాడు తక్కువలేక జరిపాడు.

"సీతా! మనకు డబ్బుతోకొనుక్కునే ఆనందమేమీలేదు. మనలాంటివారికి ఒకరిహృదయాలను ఒకరు అర్థముచేసికొని ప్రపంచయాత్ర సాగించడమే ఆనందము. నీవు సంతోషముగానుండడమే నాకుసంతోషము. మన యిద్దరిసంతోషమే మన జీవిత పరమార్థము. ఇరువురము తల్లిదండ్రుల అనురాగ ఆదరణలకు దూరమైన అభాగ్యులము. ఈ లోకములో నాకు నీవు నీకు నేనే ఆప్తమిత్రులము. బంధువులము. అంతాను...." అంటూ ఓదార్చేవాడు.

ఇలాంటి సంతోషమైన సంసారానికి మరింత ఆనందాన్ని చేకూర్చుతూ చిట్టి ఉదయించడము. ఆ చిన్నారి బోసినవ్వుల్లో వచ్చీరాని మాటల్లో బుడిబుడి నడకల్లో మరోనాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. అలాటి చల్లటిసంసారములో విధి సృష్టించిన ఆ వేదనా జ్వాలల్లో తన సంసారము అంతము కాబోతోంది. సీత ఉలిక్కిపడింది. తనభర్తే తనకు దూరమైతే తనబ్రతుకింకేమికాను ? తన చిట్టిబ్రతుకింకెమి కావాలి? అసలు అతనికి దూరమై తాను బ్రతుకలేదు. అతను దూరము కాకూడదు. తనప్రాణాన్నైనా ధారపోసి తన భర్తను బ్రతికించుకోవాలి. సీతలో ఒక్కసారి చలనం ప్రారంభమైంది. తానున్న ఇంటిలోనికి చూచింది. లోపల సన్నగా దీపము వెలుగుతూంది. "తన కష్టాలను అర్థంచేసుకొని ఆదరించేవారు ఒక్కరైనా ఉండరా?" అనుకుంది. మెల్లగా తలుపు తట్టింది. రెండునిముషాలు లోపలనుండి ఎలాటిశబ్దము రాలేదు. ఎవరూ లేరేమో

నసుకుంది. ఆకాశములోనికి చూచింది. అంతా చీకటి. ముఖంమీద కొడ్తున్న గాలి వాన. మళ్లీవచ్చి వరండాలో నిల్చుంది. ఇంతలో తలుపుతీసిన శబ్దమైంది. సీత తలుపువైపు చూచింది. ఒక యువకుడు చేతిలో దీపముపట్టుకొని తనవైపు చూస్తున్నాడు.

"ఎవరూ" అతనడిగాడు.

"ఓ....అనాథను బాబూ. వర్షములో తల దాచుకునేందుకు వచ్చానిక్కడికి" అంది సీత. ఆ యువకుడు చేతిలోని దీపాన్ని పైకెత్తి వరండాలోనికొచ్చి సీతముఖాన్ని పరిశీలనగా చూచాడు. అతనికళ్ళల్లో ఏదో వింతకాంతి మెరిసింది.

"సీత జవాబుచెప్పింది. తన పరిస్థితిని వివరించి సహాయముచేయమని అర్థించింది." ఆరోగ్యము చేకూర్తే, నాభర్త తప్పకుండ మీ ఋణము తీరుస్తాడు. ఇలాటి విషమపరిస్థితుల్లో ఆదుకొన్న మిమ్మల్ని దేవునిగా పూజించుకుంటాం బాబూ. నా మంగళసూత్రాన్ని నాకు దక్కించండి. అంటూవేడుకొంది. ఆమాటనువిన్న అతడు ఒక్షణం ఏదో ఆలోచించాడు.

"పైకిరా....డబ్బిస్తాను" అంటూ మేడ మెట్లెక్కాడు.

సీత సంతోషంతో పొంగిపోయింది, మరేమీ ఆలోచించక అతనివెంట మేడపైకెళ్ళింది.

"ఎంతకావాలి" బీరువా తెరుస్తూ అడిగాడు.

సీతకు ఎంత అవసరమో తెలియకపోయింది.



"కాని అది మీలాటివారికి తగనిపని. ఇది మీకు ధర్మంకాదు.''

"నీ విక్కడకొచ్చింది ధర్మాధర్మాలను నాకు చెప్పేందుకు కాదనుకుంటాను''

"అందుకు కాకపోవచ్చును కాని ఇలాటి పాపపునికి మాత్రం రాలేదు" అంది సీత కఠినంగా.

అతను ఆమెకళ్ళలోకి ఒక్కక్షణంచూచి చేయివిడిచాడు.

"నీవు అలాటిదానివి కాకపోయినా ఇప్పుడు నీకు డబ్బుకావాలంటే ఆపని చేసితీరాల్సిందే"

సీత అతనికళ్ళల్లోకి చూచింది. ఆ కళ్ళల్లో పశువాంఛ దోబోచులాడుతోంది.

"బాబూ యిలాంటి విషమపరిస్థితుల్లో అల్లాడిపోతున్న మా జీవితాల్లో ఆడుకోవడము మంచిదికాదు. మీకు నేను చెల్లెలినసుకోండి'' అంది ప్రాధేయపూర్వకంగా.

"నాకు చెల్లెండ్రులేరు అందుకని ఆ విధముగా ఆలోచించవలసిన అవసరము నాకులేదు."

"అందుకేనా మీరింత నీచంగా ప్రవర్తిస్తున్నారు. ఛీ! పాడులోకము ఈ డబ్బు మీదగ్గరే ఉంచుకోండి.'' అంటూ గది దాటడానికి ప్రయత్నించింది.

"ఆగు'' అంటూ అతను ఒక అంగలో తలుపుదగ్గరకొచ్చి నిల్చున్నాడు.

సీత భయంగా అతనికళ్ళల్లోకిచూచింది. అతను తలుపుమూసి పకపకా నవ్వాడు.

"పులిగుహలో అడుగెట్టిన జింక బైటపడడము ఎప్పుడైనా విన్నావా? నీవు ఒప్పు

"లోపలికిరండి. బయటెందుకు ?

"పరవాలేదు బాబు. వర్షము వెలుస్తూనే వెళ్తాను" అంది సీత.

"పరవాలేదు లోపలికిరండి. పాపము బాగా తడిసినట్టున్నారు....రండి" అంటూ సీతవైపు చూడకుండా లోపలికెళ్లాడు. సీత ఒక్షణం సంశయించి లోపలికెళ్ళింది. లోపల హాల్లో అతను కుర్చీపై కూర్చొని "మీ దీవూరేనా?" సీతకళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"అవునండి"

"మీయిల్లెక్కడ"

"డాక్ట రెంతతీసుకుంటే అంత యివ్వండి బాబూ" అతడు డబ్బుతీసుకొని సీతదగ్గర కొచ్చాడు. సీత ఆతురతగా చేయి చాపింది. అతడు సీతచేతుల్లో డబ్బుపెట్టి ఆచేతి గట్టిగా పట్టుకున్నాడు. సీతదేహం కంపించిపోయింది.

"క్షమించండి బాబూ నేనలాంటిదాన్ని కాదు." అంది సీత తనచేతి విడిపించుకోవడానికి ప్రయత్నిస్తూ.

అతను మెల్లగా నవ్వాడు "నీవుకాకపోతే నేనలాటివాణ్ణే!'' అన్నాడు.

కొన్న వప్పుకోకపోయినా నా కోర్కెమాత్రం తీర్చుకుంటాను. కాని నీవు ఒప్పుకొంటే నాకు సంతోషము అందుకే ఈ డబ్బు. నీ అవసరము తీర్తుంది నాకోర్కె నెరవేర్తుంది. ధర్మాధర్మాలనుగురించి ఆలోచిస్తే మానవులు బ్రతకము కష్టము. ఆలోచించుకో నీవు ఈ డబ్బును తీసుకెళ్ళితే నీభర్త బ్రతుకుతాడు, నీభర్త మరణిస్తే నీ జీవితం నీ చిట్టిజీవితం దుర్భరమౌతుంది. ఇన్ని రోజులు నిన్ను పోషించిన భర్తను అపత్సమయములో అతనిని ఆదుకోవలసిన

అవసరము నీకెంతైనా ఉంది.'' అంటూ అతను ఆమెవైపు నడువసాగాడు.

సీతకళ్లు బైర్లు క్రమ్మసాగాయి.

లోకములోని రాక్షసత్వము నిర్దాక్షిణ్యత్వము మూర్తీభవించిన అతని ముఖం సీతలో ఎక్కడలేని అసహ్యభావాన్ని, భయాన్ని కలిగించింది. ఆ క్షణంలో ఆమె మనోపథంలో ఎన్నో అతికీ అతకనిభావాలు మెరసి మాయమయ్యాయి. ఒకవైపు నీతి నిజాయితీ, మరోవైపు ప్రతికూలించలేని పరిస్థితుల ప్రాబల్యము, అది కల్పించిన అవసరము, ఆమెను సందిగ్ధావస్థలో పెట్టాయి. ఈ పరిస్థితులకు తలొగ్గి తాను యింతకాలము ఎంతో పవిత్రంగా కాపాడుకుంటూ వచ్చిన తన మానాన్ని బలిచేయడమా? ఇప్పటి పరిస్థితుల్లో తన భర్తను రక్షించుకోవడమా? మానంకోనం జంకి తన నిన్నాళ్ళు ప్రాణసమానంగా కాపాడుకుంటూవచ్చిన తనభర్తను ప్రాణాపాయములో ఉంటే చూస్తూ ఊరుకుండడమా?? సీత ఎటూ తేల్చుకోలేకపోయింది,

ఇంతలో అతను దగ్గరకొచ్చాడు సీతను తన కబంధహస్తాల్లో బంధించాడు.

మరో అర్ధగంటతర్వాత సీత ఆయింటిని విడిచి బయటపడింది. వర్షము తగ్గుముఖం పట్టింది. బరువుగా ఒకసారి నిట్టూర్చి వీధిలోపడింది.

*　　*　　*

డబ్బు చేతబట్టుకుని తన ఎదుట నిలబడ్డ సీతను డాక్టర్ అనుమానముగా చూచాడు. తనహృదయాంతరపు లోతుల్ని పరిశీలుస్తున్నట్లున్న ఆ చూపులను సీత భరించలేకపోయింది,

"డబ్బుతెచ్చాను డాక్టర్! పదండి" అంది సీత తలవాల్చి.

"ఈ డబ్బెక్కడిది?'' డాక్టర్ ప్రశ్నార్థకంగా అడిగాడు.

సీత ఆప్రశ్నతో వణికిపోయింది. రెండు క్షణాలు సమాధానము చెప్పలేకపోయింది.

"ఎక్కడిది'' డాక్టర్ మళ్లీ ప్రశ్నించాడు.

ఈమారు సీత వళ్ళుమండింది. "ఎక్కడిదైతే మీకేం? మీకొక్కవలసింది డబ్బు.''

డాక్టర్ మెల్లగానవ్వాడు. "నాకుతెలుసు. అయినా నాకెందుకు? నాకొక్కవాల్సింది డబ్బు. అది ఎలావస్తే నాకేం? వస్తున్నా పద'' అంటూ లోపలికెళ్ళి మెడిసన్ చెస్ట్‌తో తిరిగొచ్చి మౌనముగా నిల్చున్న సీతవైపు ఓమారుజూచి నడక సాగించాడు. సీత అతన్ని వెంబడించింది.

"డాక్టర్ షెడ్డులోంచి కారు బయటకు తీసి సీతను వెనుకసీట్లో కూచోమని కారును రోడ్డుపట్టించాడు.

అప్పటివరకూ వెలిసినట్టున్న వర్షము మళ్ళావొచ్చింది. పూరిగుడిసెల పైకప్పులనుసైతము ఎగరగొట్టేట్టు గాలి జోరున వీస్తూంది. కాటికపూసినట్లున్న చీకటిని చీల్చుకుంటూ మెల్లగపోతోంది కారు. వెనుకసీట్లో కూచున్న సీత ముళ్లమీదున్నట్టు బాధపడ్తూంది. దైహికంగాను, మానసికంగాను ఆమె అలిసిపోయింది, తనభర్త ఏమయ్యాడోనని భయాందోళనలతో వణికిపోతూవుంది. కొన్నిగంటల కాలంలో తన జీవితములో జరిగిన మార్పులు ఆమె మనస్సులో ప్రళయ జంఝామారుతాన్ని రేపుతున్నాయ్. ఆ సంఘటనలనుగూర్చి ఆలోచించేందుకే ఆమె మనస్సు జంకుతూంది.

అమాయకమైన చిరునవ్వులతో చూచే తనభర్తకు, మలినమైనముఖాన్నెలా చూపించాలో ఆమె కర్థంకావడములేదు. దారిపక్కనేవున్న వేపచెట్టు గాలితాకిడికి విరుచుకుపడింది. ఆ శబ్దముతో అంతవరకూ ఆలోచిస్తున్న సీత ఉలిక్కిపడి అద్దంలోంచి బయటకు చూచింది, కారు మెల్లగాపోతోంది. గాలి ఉధృతంవల్ల ప్రక్కనున్న చెట్లన్నీ ఊగిపోతున్నాయ్. ఒకదానికొకటి రాచుకుని చేసేశబ్దం ఆపదల్లో చిక్కుకుని అల్లాడుతున్న అనాథలుపెట్టే గావుకేకలావుంది,

డాక్టర్ కారు ఆపాడు. "ఈగాలికి కారు కదలడములేదు'' అన్నాడు సీతవైపుచూచి. సీత హృదయంమీద పిడుగుపడ్డట్లయింది. ఆమె నవనాడులూ కృంగిపోయాయ్. ఆమె మనస్సు అశాంతిలో అల్లాడిపోయింది. ఈ గాలిలో తమ పూరిగుడిసె, మరణావస్థలోనున్న తమభర్త.... లోకంతెలియని తన చిట్టి....ఏమైవుంటారో?....సీతకు దుఃఖము పొంగుకొచ్చింది.

"డాక్టర్! ఎలాగైనా పోనివ్వండి, పోనివ్వండి డాక్టర్ మీపాదాలు పట్టుకుంటాను...." అంటూ ముఖాన్ని చేతుల్లో కప్పుకుని బావురుమని ఏడ్చింది.

"కారు పోవటములేదు. కదిల్తే బోల్తా పడ్తుంది. కాస్సేపు ఓపికపట్టు'' అన్నాడు ఆమెవైపు చూడకుండానే.

"అయితే నే వెళతాను డాక్టర్," అంటూ కారుతలుపుతెరచి పోబోయింది ఆతృతగా. డాక్టరు పోతున్న ఆమెచేతినిపట్టుకున్నాడు.

"నీవుదిగి వెళ్ళలేవు. ఈ గాలి నిన్ను పోనివ్వదు.'' అంటూ ఆమెను వెనుకసీట్లోకి తోసి తానూ లోపలికెళ్లాడు. సీత భయంతో ఒకమూలకు నద్దుకుంది. డాక్టర్ సీత వక్షముపై చేయివేశాడు. బాణంతగిలిన లేడిలా చూచి అతనిచేతిని విదిలించింది. ఆమెకు కోపం, దుఃఖం, బాధ అవధులు దాటిపోయాయ్. కానీ తనపరిస్థితి నర్థముచేసుకుని వాటిని తనలోనే యిముడ్చుకుంది.

"డాక్టర్! అంత అన్యాయమా? ఒకవైపు నాభర్త మరణావస్థలోవుంటే మీకిలాటి బుద్దెలాపుట్టింది! మీతోటి మానవులు బ్రతకటము మీకిష్టములేదా....?'' అంటూ తనముఖాన్ని చేతుల్లో కప్పుకుంది.

"ఇంకా కారుకదిలేందు కెంతోకాలము పడ్తుంది. ఆ కాలాన్ని వృధాచేయటము ఎందుకు?'' అంటూ ఆమెని తనహస్తాల్లోకి యిరికించుకున్నాడు. సీత అతని బందీలో తన్నుకుంది.

మరో పావుగంట తర్వాత సీత నిస్పృహగా వెనుకసీట్లో పడివుంది. ఆమెదేహంలోని ప్రతి అణువూ బాధపడ్తూంది. ఆమె హృదయములో అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయ్.

కారు గుడిసెముందాగింది. సీత ఒక్క ఉదుటున తలుపుతీసుకుని బయటపడింది. గుడిసె తలుపులు వేసివున్నాయ్. గట్టిగా అరచింది. లోపల్నించి సమాధానము రాలేదు. ఇంతలో మెడిసిన్ చెస్ట్‌తో అక్కడికొచ్చి సీతవైపు చూచాడు. బాగ్‌లోని టార్చి తీసి ఇంటివేపుచూశాడు. ''పైకప్పు కూలిపోయివుంది'' అన్నాడు ఆశ్చర్యంగా.

"కప్పు కూలిపోయిందా" అంటూ సీత శివంపట్టినదానిలా అరిచి తలుపుకేసి ఢీకొట్టింది. డాక్టరూవచ్చి తలుపుతోశాడు. తలుపు కొంతవరకూ జరిగి లోనికి దారి ఏర్పడింది. తర్వాత యిద్దరూకలిసి ఎలాగో తలుపును ఊడబెరికేశారు. డాక్టర్ లైటు వేశాడు. ఆ దృశ్యంచూచి సీత ఒక్కసారిగా గావుకేకపెట్టి భర్తమీద పడిపోయింది. డాక్టర్ క్రిందపడివున్న సీతభర్తనూ, చిట్టిని స్పందించిచూచి లాభంలేదంటూ పెదవి విరచాడు.

తనమానాన్ని బలిపెట్టికూడా సీత తన భర్తను కాపాడుకోలేకపోయింది.

నిర్జీవంగా పడివున్న సీత, భర్త, చిట్టి శవాలవైపు ఓమారుచూచి దీర్ఘంగా నిట్టూర్చాడు డాక్టర్.

